తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, ఫిబ్రవరి 5, 2025 | సంపుటి-1 సంచిక-55 పేజీలు - 10

The Largest Readers Local Digital



7

## పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

- ధరణి, మీ సేవలో వచ్చిన వాటిపై దృష్టి పెట్టాలి
- హెచ్ఎండీఏ పరిధిలో 675 చెరువుల మ్యాపులు సిద్ధం చేయాలి
- ఫిర్యాదులు రాకుండా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి
- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- అధికారుల పనితీరుపైనా నిఘా.. ఫీడ్ బ్యాక్ నా వద్ద ఉంది..
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



# నాడు కలకల.. నేడు వెలవెల

- నారాయణఖేడ్ పశువుల సంతలో మౌలిక వసతులు కరవు
- కనీసం తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేక ఇబ్బందులు
- సంతకు తీసుకువచ్చే పశువులను ఎండలో కట్టేయాల్సిన పరిస్థితి
- ప్రతి ఏటా వేలంపాట ద్వారా లక్షల రూపాయాలు ఆదాయం
- కానీ, రైతుల గోడుపట్టించుకునే నాథుడే లేడు

నారాయణఖేడ్ సంతకు పశువులను విక్రయించేందుకు మార్కెట్ పశువులను తీసుకొచ్చే అక్కడ రైతులకు సరియైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా వేలంపాట ద్వారా లక్షల రూపాయలు పురపాలక సంఘానికి సమకూరుతున్న రైతుల గోడు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరంలో పశువుల సంత నిర్వాహనకు, మేకల నిర్వాణకు, కూరగాయల మార్కెట్ నిర్వాహణకు, వేలంపాట ద్వారా ఇంచుమించు 50 లక్షల నుండి 60 లక్షల వరకు ఆదాయం వస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు..

- నారాయణఖేడ్, సిరి న్యూస్



4



# సర్కారు భూమిపై భూస్వామి కన్ను!

- గతంలో గుడిసెలు వేసుకున్న పేదలు
- రాజకీయ కుట్రతో పేదల గుడిసెలు బుగ్గిపాలు
- ఏళ్ళ తరబడి కోర్టులో మూలుగుతున్నకేసు
- ఎలాగైనా కబ్జా చేసేందుకు భూస్వామి కుట్ర

3

సర్కారు భూములు ఎక్కడ ఉన్నా రాబంధుల కన్ను పడుతోంది.. అవకాశం దక్కితే చాలు కబ్జా చేస్తున్నారు.. ప్రభుత్వ భూముల్లో గూడులేని పేదలకు స్థలాలు కేటాయించి ఆదుకోవాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నారు.. పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే ఓ బడా నేత సదరు భూస్వామికి వత్తాసు పలుకుతూ పోలీసులతో లాఠీచార్జి చేయించి గుడిసెలకు నిప్పంటించిన ఘటనలు ఇందుకు ఉదాహరణలు.. ఇలాంటి ఘటనే సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో జరిగింది.. భూమిపై 17 ఏళ్ళుగా కోర్టులో కేసు మూలుగుతుండగా ఎలాగైనా ప్రభుత్వ భూమిని పొందడానికి భూస్వామి కుట్రలు పన్నుతున్నారు.. హత్నూర మండలం కాసాల గ్రామ సర్కారు భూమిపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం..

(హత్నూర-సిరిన్యూస్)



## జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తా!

- కేంద్ర పథకాలను ప్రజల్లో తీసుకెళ్తాం
- పార్టీలో విబేధాలు లేకుండా ముందుకెళ్తా
- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం చేయూత
- రూ.కోట్లలో నిధులు మంజూరు
- ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం
- కారు పార్టీని నమ్మే పరిస్థితి లేదు..
- సిరి ఇంటర్వ్యూలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్

4

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించండి

బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



3



నారాయణఖేడ్ సంతకు పశువులను విక్రయించేందుకు మార్కెట్ పశువులను తీసుకొచ్చే అక్కడ రైతులకు సరియైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా వేలంపాట ద్వారా లక్షల రూపాయలు పురపాలక సంఘానికి సమకూరుతున్న రైతుల గోడు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరంలో పశువుల సంత నిర్వాహనకు, మేకల నిర్వాణకు, కూరగాయల మార్కెట్ నిర్వాహణకు, వేలంపాట ద్వారా ఇంచుమించు 50 లక్షల నుండి 60 లక్షల వరకు ఆదాయం వస్తున్న. పురపాలక సంఘానికి ఆదాయం వచ్చేలా ఆలోచన చేస్తున్న పురపాలక సంఘం అధికారులు మాత్రం సుదూర ప్రాంతాల నుంచి వ్యయపాయాసాలకు ఓర్చి మార్కెట్ కు వస్తే వారికి కనీసం తాగునీటి సౌకర్యం కల్పించడంలో విఫలామవుతున్నారు.

**- నారాయణఖేడ్, సిరి న్యూస్**

# నాడు కలకల..
# నేడు వెలవెల

- నారాయణఖేడ్ పశువుల సంతలో మౌలిక వసతులు కరవు
- కనీసం తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేక ఇబ్బందులు
- సంతకు తీసుకువచ్చే పశువులను ఎండలో కట్టేయాల్సిన పరిస్థతి
- ప్రతి ఏటా వేలంపాట ద్వారా లక్షల రూపాయాలు ఆదాయం
- కానీ, రైతుల గోడు పట్టించుకునే నాధుడే లేడు

## ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

నారాయణఖేడ్ పట్టణంలోని మంగళవారం పశువుల సంతలో పశువులు ఎండకు ఎండుతూ వానకు నానుతూఉన్నాయి రైతులు మాత్రం ఎక్కడో దుకాణాల సముదాయం సూర్లపక్కన నీడ ఉంటే అక్కడే కూర్చుని సేద తీరుతున్నారు. పశువులు మాత్రం ఎండలోనే ఉంటున్నాయి తాగడానికి నీటితోట్లు లేవు రైతులు తాగడానికి వారికి కూడా నీళ్లు లేవు నీడ లేదు. ఇలా ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. పంచాయితీ ఖజానాను నింపుకోవడంలో చూపిస్తున్న శ్రద్ధ ప్రజల అవసరాలను గుర్తించలేకపోతున్నారు. పశువుల సంతలో పశువుల కోసం నీటి తొట్లు ఏర్పాటు చేయాలి, పశువుల నీటి వసతి కోసం బోరుబావిని తవ్వించాలి, రైతుల కోసం షెడ్లు ఏర్పాటు చేయాలి, తాగునీరు మరుగుదొడ్లు వసతి కల్పించాలి, కానీ ఇవేవీ పట్టవు రైతుల నుంచి దోచుకోవడమే తప్ప వారికి కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వేల రూపాయల అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో పశువులను అమ్మి వాటికి వడ్డీలు చెల్లించేందుకు కూడా రైతులు తంటలు పడుతున్నారు. నారాయణఖేడ్ మునిసిపల్ డివిజన్ కేంద్రంలో ప్రతి మంగళవారం పశువుల సంత జరుగుతోంది. దీనికి పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి వచ్చిన రైతులు వ్యాపారాలు ఇక్కడ పశువుల క్రయ విక్రయాలు జరుగుతుంటారు. ఈసారి వర్షాలు అంతంత మాత్రమే కురవగా తగిన స్థాయిలో వర్షాలు లేక వర్ణ దేవుడు ముఖం చాటేసాడు వర్ష భావం కారణంగా పంటలన్నీ సరిగ్గా పండక చేసిన అప్పులు వడ్డీలు చెల్లించేందుకు రైతులు తమ పాకలో ఉన్న పశువులను అమ్ముకునేందుకు సిద్ధం అవుతున్నారు. పశువుల అంగడి పాలకుల నిర్లక్ష్యంతో కొట్టుమిట్టాడుతోంది. పశువుల అంగడిలో కనీస సౌకర్యాలు కల్పించే నాధుడు లేక ఉనికి కోల్పోయే పరిస్థితి దాపురించింది. ఒకప్పుడు పశువుల క్రయవిక్రయాల అడ్డగా విరజిల్లిన పశువుల అంగడి నేడు వెలవెలబోతుంది. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి సంతకు వచ్చిన రైతులకు పశువులకు నీడ, నీటి తొట్లు సరియైన వసతులు కల్పించాలని కోరుతున్నారు.

## గతంలో పేరుగాంచిన అంగడి..

నారాయణఖేడ్ పశువుల అంగడి గతంలో ఎంతో పేరు గాంచింది. ఈ అంగట్లో అన్ని రకాల పశువులు లభిస్తాయని సంగారెడ్డి జిల్లాతో పాటు సరిహద్దుల్లో ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, చుట్టుపక్కల జిల్లాల నుంచి అనేకమంది రైతులు వ్యాపారులు దళారులు వచ్చేవారు. అప్పట్లో మంగళవారం వచ్చిందంటే చాలు పశువుల సంతాకు వేలాది పశువులు క్రయవిక్రయాలకు వచ్చేవి అప్పట్లో ప్రతి ఇంట్లో కనీసం ఐదు పశువుల నుంచి పదుల సంఖ్యలో పశువులు ఉండేవి పశువుల అంగట్లో గేదెలు, ఆవులు, లేగ దూడలు, దున్నపోతులు, కాడెద్దులు, ఉండేవి కానీ ప్రస్తుతం అంగట్లో గేదెలు మాత్రమే కనిపిస్తున్నాయి. అందుకు కారణం గ్రామాల్లో పశుపోషణ భారం కావడం కూలీలు లభించకపోవడం రైతులు యంత్రాల ద్వారా పంటలు సాగు చేస్తుండడంతో పశు పోషణ పూర్తిగా తగ్గిపోయింది. గేదెలను పెంచుకుంటున్న వారు సైతం పశుగ్రాసం కొరత కారణంగా పల్లెల్లో పాడి పశువులు తగ్గిపోవడంతో పాల ప్యాకెట్లను వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తిరిగి గ్రామాల్లో పూర్వపు వైభవం తీసుకురావాలంటే గ్రామాల్లో పశువుల పోషణ కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులని వర్షాభావ పరిస్థితులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో రైతులు కూలీలుగా మారుతున్నారు. కానీ వారు పెంచుకునే పశువులను పెంచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మూగజీవాల పరిస్థితి మరి అధ్వానంగా తయారైంది. పశుగ్రాసం కొరత కొందరు వాటి అవస్థలు చూడలేక అమ్ముకుంటున్నారు.



### నీళ్లు లేవు.. నీడ లేదు..
### రైతు పండిత్ నాయక్, తుర్కపల్లి గ్రామం

ఇక్కడకు మేకలు అమ్మడానికి తీసుకువచ్చాను. అమ్మగానే చిట్టి డబ్బులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం మా మేకలకు మాకు తాగడానికి నీళ్లు లేవు నీడ లేదని ఇంటి వద్దనే నీరు తాపుకుని ఇక్కడికి తీసుకు వస్తున్నాం. మళ్ళీ ఇంటికి పోయాకనే నీళ్లు తాగుతున్నాయి మా పశువులు అని అన్నారు.

### అంగట్లో వసతులు లేవు..
### భూమయ్య,రైతు

ఇక్కడ ఎండలోనే పశువులను నిలబెడుతున్న. మేము కూడా ఎండలోనే ఉంటున్నాం. ఒక్క ఎద్దును అమ్మితే చిట్టి పైసలు ఎనిమిది వందల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇక్కడ ఇలాంటి వసతులు లేవు.









# సర్కారు భూమిపై భూస్వామి కన్ను!



- గతంలో గుడిసెలు వేసుకున్నపేదలు
- రాజకీయ కుట్రతో పేదల గుడిసెలు బుగ్గిపాలు
- ఏళ్ళ తరబడి కోర్టులో మూలుగుతున్నకేసు
- ఎలాగైనా కబ్జా చేసేందుకు భూస్వామి కుట్ర

**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 336 లో గల సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది. దానిపై కన్నేసిన ఓ భూస్వామి ఎలాగైనా ఆ భూమిని దక్కించుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాడు. సదరు భూమికి సంబంధించి ప్రభుత్వానికి-భూస్వామికి మధ్య జరుగుతున్న భూ తాలూకు కేసు ఏళ్ళ తరబడి కోర్టులో మూలుగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. - (హత్నూర-సిరిన్యూస్)**

### రాజకీయ కుట్రలో గుడిసెలు బుగ్గి పాలు...

ఇదే సమయంలో అసలైన రాజకీయం ప్రారంభమైంది. అప్పటి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి రంగ ప్రవేశం చేశారు. పేదలను తరిమి కొట్టేందుకు పక్కా వ్యూహం పన్నారు. వారి కనుసన్నల్లో పోలీసులు ఒక్కసారిగా గుడిసెలపై దాడులకు దిగారు.పేదలపై లాఠీ చార్జి చేసి భీభత్సం సృష్టించారు. పోలీసుల లాఠీ దెబ్బలకు పేదలు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అంతటితో ఆగకుండా పోలీసులు గుడిసెలకు నిప్పు పెట్టి బూడిద చేశారు.

### కబ్జాకు దిగిన భూ స్వామి....

పోలీసుల దాడులతో ఖాళీ అయినా ఆ స్థలంపై ఓ భూస్వామి కన్నేసి కబ్జాకు దిగాడు. ఆ భూమికి హక్కుదారున్ని నేనేనంటూ భూమి చుట్టూ హద్దులు ఏర్పాటు చేశాడు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని హద్దులను తొలగించి సదరు భూస్వామికి చట్టపరమైన నోటీసులు జారీ చేశారు. అప్పటి నుండి ఆ భూమి సమస్యాత్మకంగా ఉండిపోయింది. నాటి నుండి ఆ భూమి తాలూకు కేసు 17 ఏళ్లుగా కోర్టులో మూలుగుతూనే ఉండగా ఆ భూస్వామి మాత్రం భూమిని కబ్జా చేసేందుకు దారులు వెతుకుతున్నట్లు సమాచారం.

### అది పోరాటాల భూమి...

కాసాల గ్రామంలోని సర్వే నంబర్ 336లో గల భూమికి ఒక ప్రత్యేకత ఉంది. అన్ని ప్రభుత్వ భూముల్లాగా కాకుండా దీనికొక చరిత్ర ఉంది. 17 యేళ్ళ క్రితం 2007లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు ఉధృతంగా సాగుతున్న సమయమది. కాసాల గ్రామానికి చెందిన నిలువ నీడ లేని నిరుపేదలు సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం సాగించారు. పేదల పక్షాన నిలబడిన సిపిఎం పార్టీ వారికి పూర్తి అండగా నిలిచింది. దాదాపు ఊరుఊరంతా అక్కడే తిష్ట వేశారు. దానికి సుందరయ్య కాలనీ అనే నామకరణం కూడా చేశారు. చలికి వణుకుతూ..వానకు తడుస్తూ గుడిసెల్లోనే బతుకీడ్చారు. తాము ఉంటున్న గుడిసె జాగాలను దక్కించుకోవడం కోసం పేదలు అక్కడి నుండే పోరుబాట పట్టారు. నిరసన కార్యక్రమాలు, పాదయాత్రలు నిర్వహించారు. వారికి అండగా నిలబడిన ఓ సిపిఎం పార్టీ నాయకుడు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచారు. సుమారు ఏడాది పాటు ఉవ్వెత్తున జరిగిన భూ పోరాటం అప్పట్లో రాష్ట్ర స్థాయిలో పెద్ద సంచలనం సృష్టించింది. సిపిఎం పార్టీ జాతీయ స్థాయి నాయకులు సైతం భూ పోరాటంలో పాల్గొని పేద ప్రజలకు బాసటగా నిలిచారు. సమస్య పరిష్కారానికై పేదలతో కలిసి 20 కిలోమీటర్ల దూరం పాదయాత్రగా వెళ్ళి జిల్లా కలెక్టర్ కు వారి గోడును వినిపించారు.పేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేసిన సిపిఎం నాయకులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. వారిపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు. అయినా భూ పోరాటం ఆగలేదు. పేదల కోసం జైలు శిక్షను అనుభవించిన సిపిఎం నాయకులు పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు. పోరాటాల ప్రకంపనలకు దిగొచ్చిన అధికార యంత్రాంగం సదరు భూమిలో ఇది ప్రభుత్వ భూమి అంటూ లిఖించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు అధికారులు గ్రామంలో సర్వే నిర్వహించి నిజమైన పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు కార్యాచరణ ప్రారంభమైంది. అర్హులైన వారి జాబితాను సైతం సిద్ధం చేసి ఉంచారు.

---






# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించండి

### బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**సదాశివపేట, ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కోరారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సి. అంజిరెడ్డి గెలిపించాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తి అని, గత కొన్ని సంవత్సరాలుగా సమాజ సేవలో ముందుంటాన్నారన్నారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను, భవిత కళాశాలలోని లెక్చరర్లను కలిసి బిజెపి అభ్యర్థికి ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు, కళాశాల యాజమాన్యం గోదావరి అంజిరెడ్డికి పూలమాలవేసి సన్మానించి, జ్ఞాపికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోసంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వరరావు దేశ్పాండే జిల్లా జనరల్ సెక్రటరీలు ఓదేల మాణిక్ రావు రాజశేఖర్ రెడ్డి పట్టణ మండల అధ్యక్షురాలు ఓదెల రాజేశ్వరి కర్ణం ఆదిత్య జిల్లా కౌన్సిల్ సభ్యులు కే.శ్రీనివాస్ సుధాకర్ దర్జీ కోవూరు సంగమేశ్వ తోట చంద్రశేఖర్ రాజ్ వుశన్న గారి శ్రీశైలం గొర్లిల శివలింగం భవాని ప్రసాద్ యాదవ్ మోహన్ రెడ్డి హరీష్ శ్రీకాంత్ భరత్ కాశీనాథ్ ప్రసాద్ సుభాష్ మధు,శ్రీకాంత్ రాజ్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

- సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** భగవంతుడు పై విశ్వాసంతో ముందుకు సాగాలని సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో శ్రీ డాక్టర్ జల్లిపల్లి బ్రహ్మంగారి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి "భక్తుడు-భక్తి-భగవంతుడు" అనే సత్సంగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ "భగవంతుడిపై ప్రేమా విశ్వాసం ఉంచి ముందుకు సాగాలని అన్నారు. అప్పుడే నిజమైన భక్తుడు అవుతాడు" అని పేర్కొన్నారు. భక్తి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్, నాయకులు డాక్టర్ ఆనంద్, వాసుదేవ రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, కిరణ్, ఆశ్రమ నిర్వాహకులు యాదా కిషన్, భాషయ్య, శంకర్, రాములు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.









# జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తా!

- కేంద్ర పథకాలను ప్రజల్లో తీసుకెళ్తాం
- పార్టీలో విబేధాలు లేకుండా ముందుకెళ్తా
- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం చేయూత
- రూ.కోట్లలో నిధులు మంజూరు
- ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్
- కారు పార్టీని నమ్మే పరిస్థితి లేదు..
- సిరి ఇంటర్వ్యూలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్

మెదక్ జిల్లాలో పార్టీని బలోపేతం చేసే దిశగా పక్కా ప్రణాళికతో ముందకు సాగుతానని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ అన్నారు. సిరి న్యూస్ తో ముఖీముఖీలో సిరి ప్రతినిధి అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాదానాలు ఇచ్చారు.. కార్యకర్తలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిందని... కారు పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని.. ఇక బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆయన సిరి ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు...

నర్సాపూర్, ఫిబ్రవరి 4(సిరి న్యూస్)

### సిరిః మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షునిగా నియామకంపై మీ అభిప్రాయం ?

**మల్లేష్‌గౌడ్ః** బీజేపీ పార్టీ నిజమైన కార్యకర్తలను గుర్తిస్తుందనడానికి నేనే ఉదాహరణ. పార్టీలో ప్రతి ఒక్కరు కార్యకర్తలే. పదవులు ముఖ్యం కాదు. పార్టీ అభివృద్ధికి, దేశ సమగ్రతకు పాటుపడడం బీజేపీ సిద్ధాంతం. తనవంతుగా జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంలో చేసిన కృషిని పార్టీ గుర్తించింది. అంతేగాకుండా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఒక్క బీజేపీ మాత్రమే కృషి చేస్తోంది. అందులో భాగంగానే జిల్లా బీజేపీ అధ్యక్షునిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు అవకాశం కల్పించింది. ఇందుకు కృషి చేసిన రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులకు, జిల్లా ఎంపీ రఘునందన్‌రావుకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు చెబుతున్నా.

### సిరిః గ్రామాలలో పార్టీ పరిస్థితి ఏమిటి ?

**మల్లేష్‌గౌడ్ః** గ్రామ స్థాయిలో బూత్ కమిటీలను నియమించాం పార్టీ బలోపేతానికి బూత్ ఇన్చార్జి లకు సూచనలు సలహాలు ఇచ్చాం. గ్రామంలో యువత బిజెపి వైపు మొగ్గు చూపుతుంది. గ్రామ స్థాయిలో బిజెపి పార్టీ బలంగా ఉంటే మండల, నియోజకవర్గం, జిల్లా మొత్తం బలంగా ఉంటుంది. సర్పంచులు, జడ్పీటిసీలు, ఎంపీటీసీల ఎన్నికల్లో విజయం సాధించుటకు నా వంతు కృషి చేస్తాను. కేంద్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గ్రామాల్లో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశంతో అనేక పథకాలను ప్రవేశపెట్టారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీల భవనాలు, సొసైటీలు, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు వంటి నిర్మాణాలకు కేంద్రం నిధులు అందిస్తుంది. గ్రామాలలో యువతకు నైపుణ్యం చెందాలని మేకింగ్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా అనే నినాదంతో చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు అభివృద్ధికి ప్రోత్సాహకాలు అందిస్తుంది. మన దేశంలో ఉత్పత్తి చేసిన వస్తువు మనదేశంలో అమ్మితే దేశం అభివృద్ధి చెంది జిడిపి వృద్ధి రేటు పెరుగుతుంది. ఈ విషయాలన్నింటిని గ్రామాల్లో వివరిస్తాం. పార్టీకి ఇప్పటికే గ్రామస్థాయిలో బలోపేతంగా ఉన్నాం.

### సిరిః పార్టీలో విబేధాలను ఎలా అధిగమిస్తారు ?

**మల్లేష్‌గౌడ్ః** వర్గ విభేదాలు అంటూ ఏమీ లేవు. అందరం కలిసిమెలిసి ఉంటాం. అందరితో కలిసిమెలిసి పనిచేస్తాం. రాబోయే రోజులలో బిజెపి పార్టీని బలంగా చేయుటకు అందరి సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు వెళ్తాం.

### సిరిః స్థానిక ఎన్నికల్లో మీ ప్రణాళిక ఏమిటి ?

మల్లేష్‌గౌడ్ః ప్రత్యేకంగా ప్రణాళిక అంటూ ఏమీలేదు. బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పట్ల ప్రజలకు క్లారిటీగా ఉన్నారు. బూతు స్థాయి నుండి మాకు కార్యకర్తలు ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారులకే పట్టం కడతారు. కచ్చితంగా గతంలో కంటే ఎక్కువ స్థానాలను గెలుచుకుంటాం.

### సిరిః మీ పార్టీలో మహిళలకు అవకాశం ఎలా ఉంది ?

మల్లేష్‌గౌడ్ః రాజకీయంలో మహిళలకు అవకాశం కల్పిస్తుంది కేవలం బీజేపీ పార్టీ మాత్రమే. మహిళలకు ప్రాధ్యాన్యతనిస్తూ రాబోయే రోజులలో మహిళలకు పార్టీ పదవుల్లో అగ్రతాంబూలం అందిస్తాం. జిల్లా స్థాయిలో ఉన్న యువతను బిజెపి పార్టీలో చేరే విధంగా నా వంతు కృషి చేస్తాను. గ్రామ, మండల స్థాయిలో సైతం మహిళలకు అవకాశం కల్పిస్తాం.

### సిరిః కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను ఎలా ఎదుర్కొంటారు ?

**మల్లేష్‌గౌడ్ః** గత దశాబ్ద కాలంగా బీఆర్‌ఎస్, ప్రస్తుతం ఏడాదిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండూ ప్రజాపాలనలో ఫెయిల్ అయ్యారు. బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు నమ్మక గద్దె దించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అని అధికారంలోకి వచ్చింది. పథకాలు అమలు చేయడంలో విఫలం అయింది. ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసింది. ప్రస్తుతం బీజేపీని మాత్రమే ప్రజలు నమ్మగలుగుతున్నారు. అందుకే మూడోసారి కేంద్రంలో మోడీ సర్కార్ ఏర్పాటైంది. అలాగే తెలంగాణలో 8 ఎంపీ స్థానాలను గెలుచుకోగలిగాం. ప్రజలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితి లేదు. రానున్న రోజుల్లో బీజేపీ వైపే ప్రజలు మొగ్గు చూపుతారు.

# అటవీ ప్రాంతంలో సర్వే చేపట్టిన ఫారెస్ట్



**రామాయంపేట, ఫిబ్రవరి 4 (సిరి న్యూస్)** : రామాయంపేట మండలంలో ఫారెస్ట్ రేంజ్ పరిధిలో హైదరాబాద్ స్పెషల్ పార్టీ ఫారెస్ట్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు అటవీ ప్రాంతాన్ని సందర్శించారు.రామాయంపేట మండల పరిధిలోని అక్కన్నపేట,తోనిగండ్ల అటవీ ప్రాంతంలో మంగళవారం నాడు సర్వే చేపట్టిన హైదరాబాద్ స్పెషల్ పార్టీ పారెస్ట్ అటవీ అధికారి ప్రవీణ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణ కోసం రోడ్డు అవతలి వైపు నుండి ఈవతల వైపుకునకు వన్యప్రాణులు వెళ్లేందుకు అండర్ పాసులు నిర్మాణం చేపట్టే విధంగా తాము జాతీయ రహదారి అధికారులు జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా వన్యప్రాణులను రక్షించేందుకు తాము రేంజ్ పరిధిలో ముఖ్యమైన ప్రదేశాలలో వన్యప్రాణులకు అటవీ ప్రాంతం చుట్టు ఫెన్సింగ్ నిర్మాణం కూడా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అటవీ ప్రాంతంలో వన్యప్రాణులు ఎలాంటి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వాటిని సంరక్షించే దిశగా తాము అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు.ఆమె వెంట మెదక్ డీఎఫ్ఓ జోజి,రేంజ్ అధికారి మనోజ్ కుమార్, రామాయంపేట పారెస్ట్ రెంజ్ అధికారి విద్యాసాగర్,సాంకేతిక నిపుణులు మహేందర్ మరియు టీమ్ ఆర్ అండ్ బి అధికారులు మరియు పారెస్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన సదస్సు



**హత్నూర,ఫిబ్రవరి 4సిరి న్యూస్:**హత్నూర మండలం కాసాల రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలోసమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో రైతులకు ఉద్యాన వంట సాగు పద్ధతిపై అవగహన సదస్సు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.కూరగాయలు, వివిధ వండ్ల తోటల సాగు, చీడపీడల నివారణ, అధిక దిగుబడులు పొందటానికి తీసుకోవాలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పండ్ల తోటలలోసమగ్ర సస్యరక్షణ చర్యలు, ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాల ప్రయోజనాలను, అయిల్ ఫామ్ సాగుకు సంబంధించిన వివరాలను వివరించారు.ఈ కార్యక్రమంలోడాట్ సెంటర్ శాస్త్రవేత్తడాక్టర్ రహుల్,సరిత,ఏడీఏ రమాదేవి, మండల అధికారి శ్రీనివాసరావు, సమలత, ఎఈవోలు మహేందర్, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో ఇంటర్ మూల్యాంఖన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**రామాయంపేట ఫిబ్రవరి 4 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా రోజు రోజు కుపాలకుల నిర్లక్ష్యం వల్ల వెనకబడి పోతుంది. మెదక్ లో ఇంటర్మీడియట్ మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గత కొన్ని సంత్సరాలు గా మెదక్ ప్రాంత అధ్యాపకులు డిమాండ్ చేస్తున్న ఉలుకు పలుకు లేకుంట పోతుంది. పేరుకే మెదక్ కానీ మెదక్ లో ఎలాంటి వసతులు లేకుంట పోతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మూల్యాంకన కేంద్రం హైద్రాబాద్ లో ఉండే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కొత్తగా సిద్దిపేట లో కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. కానీ మెదక్‌ను ఎవరు పట్టించుకోలేరు. గతంలో ఎన్నో సార్లు పాలకుల కు అధికారులకు విన్నవించిన ఫలితం లేదు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కాగానే మూల్యాంకణం కూడా ప్రారంభం అవుతుంది. మెదక్ ప్రాంతంలో ఉన్న అధ్యాపకులు దాదాపు 550 మంది సిద్దిపేట కు వెళ్లాల్సి వస్తుంది. కావున ఇప్పటికైనా మెదక్ లో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాను. మెదక్ లో మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయడానికి సరిపోయే వసతులు కూడా ఉన్నాయ్ అని అధికారులకు పాలకులకు తెలిసి కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు. మెదక్ ప్రాంత అధ్యాపకులను దృష్టిలో పెట్టుకుని ఈ సంత్సరం నుంచైనా మూల్యాంకన కేంద్రాన్ని మెదక్ లో ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాను.



# విద్యార్థులచే సామూహిక సూర్య నమస్కారాలు

**రామాయంపేట ఫిబ్రవరి 4 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో సూర్య జన్మ రథసప్తమి పురస్కరించుకొని మంగళ వారం నాడు మెదక్ రోడ్డులో ఉన్న ఆవాస వివేకా నంద విద్యార్థుల చేత సూర్య నమస్కారాల కార్య క్రమం ఉదయం రామకృష్ణ వేద పీఠం పేద విద్యా ర్థులు పురోహితులచేత సూర్య భగవానునికి రథసప్తమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా చిక్కుడు కాయల రథం నెయ్యి పాలు పరమాన్నంతో స్వామివారికి నైవేద్యం ఘనంగా పూజ చేయడం జరిగిందని యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు.



## నారాయణఖేడ్ నైట్ సర్కిల్

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 4 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణం లోని అప్పారావు షేట్కార్ మినీ స్టేడియంలో నారాయణఖేడ్ నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నుయువనాయకులు రాకేష్ షేట్కార్, సాగర్ షేట్కార్, కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి కొద్దీ సేపు క్రికెట్ ఆడి టోర్ని ని ప్రారంభించారు. టోర్నమెంట్ మొదటి రోజు మొదటి మ్యాచ్ లోకల్ బాయ్స్ vs జగనాథ్ పూర్ టీంలు తలపడగా జగనాథ్ పూర్ టీం విజయం సాధించడం జరిగింది.టోర్నమెంట్ నిర్వాహకులు భూపాల్, పవన్, నొమన్, సాయి చరణ్, సాయి దిగ్వాల్, కు అభినందనలు తెలిపారు. క్రీడాలో గెలుపు ఓటములు సహజం అనీ ఆయన అన్నారు. పెద్ద ఎత్తున యువకులు పాల్గొని మ్యాచ్ తిలకించారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



**అందోల్, ఫిబ్రవరి 4 సిరి న్యూస్ :**రథసప్తమి పర్వదినం పురస్కరించుకొని జోగిపేట లో జోగినాథ స్వామి ఆలయం లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలలో జోగినాథ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు భద్రయ్య స్వామి, అర్చకులు సిద్దేశ్వర్ స్వామి, లింగాల స్వామి, జోగినాథ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ రంగా సురేష్, మాజీ మోర్కెట్ కమిటీ చెర్మన్ డిబి నాగ భూషణం, చాపల వెంకటేశం, శ్రీనివాస్, మరియు మేస్త్రి సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, జోగిపేట పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఎల్ఈడి టీవీ బహూకరణ



**శివంపేట్ ఫిబ్రవరి 4 (సిరి న్యూస్ ) :** మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్‌గుప్తా తన సొంత నిధులనుండి 30వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి టీవీ బహుకరించారు ఈ కార్యక్రమంలో వెంకటేష్, ముద్దగాల లక్ష్మీ నరసయ్య, రామా గౌడ్ ,వంజరి కొండల్, పోచ గౌడ్, ముయ్యడి సింహం, కమలయ్యగారి లక్ష్మీనారాయణ పంబల సంతు, కొవ్వూరి వెంకటేష్,వరుగంటి రమేష్‌గుప్తా,దొడ్ల అశోక్,బాసంపల్లి కృష్ణ,ఒరేయ్ శ్రీనివాస్ యాదవ్, గొడ్డస్వామి,పంబాల భూమేష్,బాసంపల్లి సుదర్శన్ గౌడ్,త్రినేష్‌గౌడ్ వజ్జ హరీష్‌ముద్దగల శ్రీనివాస్ పత్రాల రాజు గౌడ్,రేవంత్ పంభాల అజయ్ రవి నాయక్ కొండల్ శోభన్, బాబు బొడ్డు సురేష్, బలరాం అంజి కుంట లింగం పెద్దకోళ్ల ప్రశాంత్, ప్రవీణ్,ముద్దగల్ అంజ్య, ముద్దగల్ యాద్య,బానూరి నాగరాజు గౌడ్ పి ఎం జి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమ దశ నుంచి రాజకీయ నాయకుని వరకు ఎదుగుదల..

- తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకున్న యువకుడు కుమార్ సాగర్..
- ఓవైపు వ్యవసాయం, మరోవైపు రాజకీయాలతో పాటు, న్యాయవాద వృత్తి..
- రామయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన కుమార్ సాగర్‌తో 'సిరి న్యూస్' ప్రత్యేక ఇంటర్వ్యూ..

సిరి ఇంటర్వ్యూ





**రామాయంపేట, ఫిబ్రవరి 4(సిరి న్యూస్):** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చాలామంది తర్వాత కనిపించని పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ఒక్కొక్కరిది ఒక్క కారణం. కానీ అందుకు భిన్నంగా ఆ యువకుడు 2009 తెలంగాణ ఉద్యమం నుండి 2014 రాష్ట్రం వచ్చేవరకు అలుపెరుగని పోరాటం చేసి విద్యార్థి సంఘాలతో పాటు, రాజకీయ సంఘ నాయకులకు అందరి మన్ననలుపొందిన వ్యక్తి. తాను ఉమ్మడి రాష్ట్రంలో ఎదురైన రాజకీయ అనుభవాలు గుర్తుంచుకొని ఇప్పటికైనా రాజకీయంగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో నేటి వరకు ప్రజా ఉద్యమంలో ముందుంటున్నాడు.

**సిరి న్యూస్: మీ రాజకీయ ప్రవేశం ఎలా జరిగింది?**

**కుమార్ సాగర్:** 2009 సంవత్సరం నుండి 2014 తెలంగాణ వచ్చేవరకు ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

**సిరి న్యూస్: ఏ ఎన్నికల్లో అయినా పోటీ చేశారా?**

**కుమార్ సాగర్:** గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి నాలుగు ఓట్ల తేడాతో అధికార పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి పై నాలుగు ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగింది.

**సిరి న్యూస్: ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారు. ఆ పార్టీకి ప్రజలు ఎలాంటి ఆదరణ ఉంది?**

**కుమార్ సాగర్:** ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం జరుగుతుంది. యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పనిచేయడం జరుగుతుంది.

**సిరి న్యూస్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తారా?**

**కుమార్ సాగర్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

**సిరి న్యూస్: ఉద్యమకారుడిగా ఉన్న మంచి గుర్తింపు ఇప్పుడు కొనసాగుతుందా?**

**కుమార్ సాగర్:** ఉద్యమకారుడుగా ఉన్నప్పుడు మెదక్ ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్‌గా పనిచేయడం జరిగింది. ఓయూ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి,రాజారాం యాదవ్ రాష్ట్ర అధ్యక్షులతో కలిసి పని చేయడం జరిగింది.

**సిరి న్యూస్: ఉద్యమంలో సహకరించిన వారు ఇప్పుడు రాజకీయంగా సహకరిస్తున్నారా లేదా?.**

**కుమార్ సాగర్:** కచ్చితంగా సహకరిస్తారని నమ్మకం ఉంది. సంవత్సరాలపాటు విద్యార్థి జేఏసీతోపాటు, రాజకీయ జేఏసీతో కలిసి ఉద్యమాలు చేయడం జరిగింది. పార్టీలకు అతీతంగా మంచి సంబంధాలు ఉన్నాయి.

**సిరి న్యూస్: రాజకీయంగా మీ భవిష్యత్తు కార్యాచరణ ఏమిటి?**

**కుమార్ సాగర్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి,ఎంపీటీసీగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

# ధరణి, మీ-సేవలో పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి





**సంగారెడ్డి, ఫిబ్రవరి 4 ( సిరి న్యూస్ ):** ధరణి, మీసేవ లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అనే జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డు అధికారులతో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అధికారులు ప్రజలకు అందుబా టటులో వుండాలి , ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని , ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు తన వద్దకు రాకూడదని అన్నారు. అధికారుల పనితీరుపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క అధికారి పని తీరు ఫీడ్బ్యాక్ తన వద్ద ఉన్నట్లు తెలిపారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి ఆర్డీవో స్థాయిలో పూర్తిగా పరిశీలించిన తరువాత నే కలెక్టరేట్ కు పంపించాలి. రెవెన్యూ అధికారులతో, మీసేవ సంబంధించిన ఆన్లైన్ సమస్యలపై ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలు , పెండింగ్ వివరాలు ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. మీసేవ దరఖాస్తులు, కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం అలసత్వం వహించకుండా నిర్ణీత వ్యవధిలో అందించాలని ఆదేశించారు .చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ , రెవెన్యూ ,సర్వే ల్యాండ్ రికార్డు అధికారులను ఆదేశించారు . హెచ్ఎండిఏ పరిధిలో 675 చెరువులకు సంబంధించిన డిజిటల మ్యాపులు సిద్ధం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్ , మాధురి , ఏ డి సర్వే ల్యాండ్ అధికారి అవినాష్ నాయక్ , ఆర్డీఓ రవీంధర్ రెడ్డి, ఈ ఈ ఇరిగేషన్, తహసీల్దార్లు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ ని కలిసిన మాజీ వార్డు సభ్యులు



**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ కమీషనర్ జైత్ర నాయక్ ని మాజీ వార్డు సభ్యులు వీరేశం గౌడ్, శివశంకర్ లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డపోతారం అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రాజు నాగరాజు ,మాణిక్యం, శ్రీనివాస్, దేవయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పుష్పార్చన





**గుమ్మడిదల, ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన, పుష్పార్చన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గుమ్మడిదల వైశ్య సంఘం ఆధ్వర్యంలో రథసప్తమి పండుగను పురస్కరించుకొని గుమ్మడిదలలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్తలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా సామూహిక కుంకుమార్చన, పుష్పార్చన, పల్లకి సేవ, హారతి కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త నరసింహచార్యులు, రంగనాథచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గుమ్మడిదల - జిన్నారం మండల కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ గుప్త, గుమ్మడిదల వైశ్యా సంఘం అధ్యక్షులు బాల్ లింగం గుప్త, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ గుప్త, కోశాధికారి చంద్రశేఖర్ గుప్త , వీరేశం గుప్త, రమేష్ గుప్త , అంజయ్య గుప్త, మెడికల్ షాప్ శంకర్ గుప్త, సాయిబాబా గుప్త తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో అండగా నిలుస్తున్న మైత్రీ ఫౌండేషన్



**గుమ్మడిదల, ఫిబ్రవరి 4 సిరి న్యూస్** :రక్తదానం ఎంతో మంది ప్రాణాలు నిలబెడుతుంది.హైదరాబాద్‌కు చెందిన స్వాతి అనే మహిళకు బి పాజిటివ్ రక్తం అత్యవసరంగా అన్న విషయం మైత్రీ ఫౌండేషన్ దృష్టికి వచ్చింది. చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ వెంటనే స్పందించిన ఆయన, ఫౌండేషన్ సభ్యుడు మహంకాళి నవీన్ సాగర్ బి పాజిటివ్ రక్తగ్రూప్ కలిగిన వ్యక్తి అనే విషయాన్ని తెలుసుకుని, అతనిని వెంటనే.. సురారంలోని మల్లారెడ్డి హాస్పిటల్లో నవీన్ సాగర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నవీన్ సాగర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎనిమిది సార్లు రక్తదానం చేశానని, మానవసేవే మాధవ సేవ అనే నిబద్ధతతో రక్తదానం చేయడం ఆనందంగా అనిపిస్తుందన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన గుమ్మడిదల గ్రామానికి చెందిన నవీన్ సాగర్ ను పలువురు అభినందించారు. స్వాతి కుటుంబసభ్యులు నవీన్ సాగర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మైత్రీ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు.

# ఫొటో, వీడియోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ఎన్నిక



**నారాయణఖేడ్: ఫిబ్రవరి 4 (సిరి న్యూస్) :** నియోజకవర్గానికి సంబంధించిన ఫోటో ,వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నికలు మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్ లో నిర్వహించారు. ఈ ఓటింగ్ లో నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని 34 మంది ఫోటో, వీడియో గ్రాఫర్ లు పాల్గొన్నారు. ఈ ఓటింగ్ ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా డేవిడ్,పూర్ణచందర్, వీరేశం, శేఖర్ లు వ్యవహరించారు. ఎన్నికలలో నలుగురు అభ్యర్థులు బరిలో నిలవగా, నారాయణఖేడ్ బీరప్పయాదవ్ (అంజి స్టూడియో) 10 ఓట్ల మెజారిటీతో గెలవగా. ప్రధాన కార్యదర్శిగా జ్ఞానేశ్వర్, కోశాధికారిగా దత్తు గౌడ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా మనోజ్ దత్త, సలహాదారులుగా సుధాకర్, సురేష్, అనిల్, లను నియమించారు.దీంతో వారిని సంగారెడ్డి జిల్లా ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ అధ్యక్షుడు సుప్పాల శ్రీనివాస్, వారిని అభినందించారు. వారి వెంట జిల్లా కమిటీ సభ్యులు జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, బాలరాజ్, కంది బాలు, గౌస్ డేవిడ్ తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



**జిన్నారం ఫిబ్రవరి 04 సిరి న్యూస్:** సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న తేదీన సెక్రటేరియట్ ముట్టడికి సర్పంచుల సంఘం పిలుపునిచ్చింది ఈ నేపథ్యంలో హైదరాబాద్ కు వెళ్తుండగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులను కొరివి ఆంజనేయులు, నరేందర్, శివరాజ్, జనార్ధన్‌లను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ బిల్లు చెల్లిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు అరెస్టులతో తమని ఆపలేరని ప్రభుత్వంపై పోరాడుతూనే ఉంటామని హెచ్చరించా

సిరి ఇంటర్వ్యూ

## ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతోనే

# రాజకీయాల్లోకి వచ్చా..

- గత 40 ఏండ్ల నుంచి మాది రాజకీయ కుటుంబం..
- మా నాన్న అప్పట్లోనే సర్పంచ్.. గ్రామానికి ఎంతో సేవ చేశారు..
- మాజీ ఎంపీపీ వెల్దుర్తి మండలం, హనుమన్న గారి స్వరూప నరేందర్ రెడ్డితో సిరి ప్రతినిధి ముఖాముఖి..



రామాయంపేట, ఫిబ్రవరి 4 (సిరి న్యూస్):

**సిరి న్యూస్: మీ రాజకీయ ప్రస్తావనం ఎలా మొదలైంది?**

**నరేందర్ రెడ్డి:** గత 40 ఏండ్ల నుంచి రాజ కీయ కుటుంబం మా మా నాన్న అప్పట్లోనే గ్రామ సర్పంచ్ గా ఉండి గ్రామానికి ఎంతో సేవ చేశారు. తద్వారా నేను కూడా ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చాను.

**సిరి న్యూస్ : గత ప్రభుత్వంలో మీ సతీమణి గారు బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా ఎన్నికైన తర్వాత నాలుగు సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీలోనే ఉండి చివరి సంవత్సరంలో మీరు పార్టీ మారటానికి గల కారణాలు ఏంటి?**

**నరేందర్ రెడ్డి:** అప్పటి ప్రభుత్వంలో సరైన నిధులు రాక, నాతోటి ఎంపిటిసిలు మరియు సర్పంచులకు సరైన నిధులు ఇవ్వలేక, వారికి ఎలాంటి మేలు చేయలేకపోయాను. అంతేకాక ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ప్రభుత్వం మీద కూడా వ్యతిరేకం ఉండే.ఇది కాక నాకు అప్పటి కాంగ్రెస్ నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ద్వారానే నేను ఎంపీపీ అయినాను కాబట్టి అన్నిటిని దృష్టిలో పెట్టుకొనికాంగ్రెస్ ప్రభుత్వం రాకముందే నేను పార్టీని మారాను.

**సిరి న్యూస్: మీ సతీమణి ఎంపీపీగా చేసిన ఐదు సంవత్సరాల పదవి కాలం మీకు సంతృప్తినిచ్చిందా?**

**నరేందర్ రెడ్డి:** ఇవ్వలేదు ఎందుకంటే ఎక్కడ కూడా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేము. ఈ గ్రామపంచాయతీ పోయిన సమస్యలు ఉండేవి, సర్పంచులకు కూడా ఏ పని చేసినా బిల్లులు సకాలంలో అందేవి కావు. రైతు వేదికలు డంపింగ్ యార్డులు ఎంత తొందరగా చేసినా బిల్లు మాత్రం వచ్చేవి కావు, నా సతీమణి మండల ఎంపీపీ గా ఉండి నాతోటి సర్పంచ్లకు మరియు ఎంపిటిసి లకు సరైన న్యాయం చేయలేదని అసంతృప్తిగా ఉన్నాను.

**సిరి న్యూస్ : గత ప్రభుత్వ పాలనకు మరియు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యత్యాసం ఏంటంటే మీరు చెప్పే కారణాలు?**

**నరేందర్ రెడ్డి:** మొట్టమొదటి వ్యత్యాసం ఈ యొక్క మంత్రి కూడా దొరికే వారు కాదు, అలాగే రుణమాఫీ విషయంలో మరియు రేషన్ కార్డు విషయంలో చాలావరకు జాప్యం జరిగింది. అంతేకాక సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు కాలేవు. ఇస్తాన్న డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా అందరికీ ఇవ్వలేదు. అదే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనుకున్నట్టుగానే రుణమాఫీ, రేషన్ కార్డులు, అవి కాక అధిక సంఖ్యలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు, అందుబాటులో మంత్రులు మండల నాయకుడు ఐనా నాకే మూడుసార్లు సీఎం ను కలవడానికి అవకాశం దొరికింది ఈ ప్రజా పాలనలో.

**సిరి న్యూస్ : మీ గ్రామంలో మీరు చేసే సేవ కార్యక్రమాలు, క్యాలు మీ గ్రామానికి పరివితమవుతాయా లేదా మండలానికి విస్తరిస్తాయి అంటే మీ జవాబు?**

**నరేందర్ రెడ్డి:** మా గ్రామం కాదు మండలానికి విస్తరించడానికి సన్నాహాలు చేస్తున్న. ఒక్కో గ్రామానికి ఒక కోఆర్డినేటర్ మరియు మా కార్యకర్తలను ఉత్తేజపరచుకుంటూ గ్రామంలో ఉన్న సమస్యలు, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి సహాయం చేయాలని ఆశయంతో త్వరలోనే మండలానికి విస్తరింప చేస్తానని సిరి న్యూస్ తో చెప్తున్నాను.

**సిరి న్యూస్ : పార్టీ పెద్దలు మీకు ఏదైనా అవకాశం ఇస్తే రాబోయే ఎన్నికల్లో మీరు పోటీ చేస్తారా చేస్తే మీ ఎజెండా ఏంటి?**

**నరేందర్ రెడ్డి:** పార్టీ పెద్దలు నా మీద నమ్మకంతో నాకు అవకాశం కల్పిస్తే వెల్దుర్తి మండలానికి సేవ చేయడానికి నేను ఎప్పుడూ సిద్ధమే ఉంటానని, ఆర్థికపరంగా నాకు ఎటువంటి ఇబ్బందులు లేవు కాబట్టి, రాజకీయము గా సంపాదించడానికి నాకు ఎటువంటి ఆశ కూడా లేదు కాబట్టి, గత ఐదు సంవత్సరాలు వెల్దుర్తి మండల ఎంపిపి గా పని చేశాను ఆ అనుభము, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారి, నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారి, మండల నాయకత్వం, కార్యకర్తల ఆశీర్వాదంతో మండలాన్ని అభివృద్ధి చేస్తానని నా నమ్మకం

**సిరి న్యూస్: ఇటీవల కాలంలో మీ గ్రామంలో మీరు మొదలు పెట్టిన సామాజిక కార్యక్రమం ఏంటో తెలుసుకోవచ్చా?)**

**నరేందర్ రెడ్డి:** నేను చేసేది చిన్న కార్యక్రమం మా గ్రామంలోని కాక మండలానికి కూడా విస్తరింప చేయాలని నా కోరిక, గ్రామంలో ఉపాధి కొరకు పట్నం వెళ్ళిన యువకులు గ్రామాల్లోని వారికి తల్లిదండ్రులను విడిచిపెట్టి వెళ్లడం జరుగుతుంది, అలా వదిలిపెట్టిన వారిలో మా గ్రామంలో 30 మందికి రెండు పూటలా భోజనాన్ని వారి ఇంటి వద్దకే పంపించడం జరుగుతుంది, ఇది నిరంతర ప్రక్రియ వారికి పొద్దున సాయంత్రం రెండు పూటల భోజనాన్ని మా కోఆర్డినేటర్ ఇంటి వద్దకు తీసుకువెళ్లి మరి ఇవ్వడం జరుగుతుంది.ఇలానే ఈ సేవా కార్యక్రమం మండలానికి వ్యాప్తి చెందాలని అలా సేవ చేయడా మునా అదృష్టముగా భావిస్తున్నాను.



**సిరి న్యూస్: గ్రామంలో లేదా మండలంలో పోటీ చేస్తారా? చేస్తే మీ ఎజెండా ఏమిటి?**

**నరేందర్ రెడ్డి:** అందర్నీ కలపకపోయే వివాద రహిత వెల్దుర్తి మండలం కావాలి, మరియు సంక్షేమ పథకాలు, అసలైన నిరుపేదలకు చేరుకోవాలి, అంతేకాక ప్రభుత్వం ద్వారా వస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి నిరుపేద కుటుంబంలో కి చేర్చ వేయడం. అధిక సంఖ్యలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మెదక్ నుండి హైదరాబాద్ వరకు వయా వెల్దుర్తి మీదుగా బస్సులు వేయించడం, అందరికీ అందుబాటులో ఉండి మండలాన్ని జిల్లాలోనే అభివృద్ధి మండలంగా తీర్చిదిద్దడం.

**సిరి న్యూస్ : మండల ప్రజల కు మరియు యువకులకు పత్రిక ద్వారా మీరు ఇచ్చే సందేశం ఏంటి?**

**నరేందర్ రెడ్డి:** వెల్దుర్తి మండల కేంద్రం, చుట్టు పక్కల గ్రామాల్లో చదువుకున్న ఎంతోమంది యువకులు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారు. మన గ్రామము, మండలంలో ఉన్న నిరుపేద కుటుంబాలు కావచ్చు, తల్లిదండ్రి లేని పిల్లలు కావచ్చు, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలు కావచ్చు, ఇటువంటి ఆధారం లేకుండా ఉన్న బడి ఈడు పిల్లలు కావచ్చు, వీరికి మన తరఫున ఎంతో కొంత సహాయాన్ని అందించాలని మనం పుట్టిన ఊరికి ఎంతో కొంత చేయాలి కాబట్టి దాని దృష్టిలో పెట్టుకొని మనం చదువుకున్న స్కూలు ను కూడా ఈ మధ్యనే వెల్దుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ ప్రైజ్ మనీగా (రూ.50,000) బహుమానంగా ఇస్తున్న మన పూర్వపు విద్యార్థి నాళ్లచెరువు రమేష్ గౌడ్ ను చూశా అలానే ఎంతో కొంత మంది ముందుకు రావాలని మన విద్యాలయాలను మనమే గుర్తు చేసుకోవాలని మన పుట్టిన ఊరుకు బాగు చేయాలని సూచించడం జరుగుతుంది.

# 29 రాష్ట్రాలను ఒకేవిధంగా చూస్తున్నకేంద్రం



- చిలిపిచేడ్ బిజెపి మండల అధ్యక్షుడు నగేష్
- బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**చిలిపిచేడ్ ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను తప్పుపడుతూ కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టడం కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే అని చిలిపిచేడ్ మండల బిజెపి అధ్యక్షుడు నగేష్ అన్నారు. మంగళవారం చిలిపిచేడ్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నగేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 రాష్ట్రాలను ఒకే విధంగా చూస్తుందని ఒకటి చిన్నగా ఒకటి పెద్దగా చూడడం కేంద్రానికి అలవాటు లేదని ఆయా రాష్ట్రాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ కేటాయింపు చేసిందని, తెలంగాణకు ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ నాయకులు వారి గుండెల మీద చెయ్యి వేసుకుని ఆ మాట అనగలరా ఆలోచించాలి. ఆయుష్మాన్ భారత్ కింద కోట్ల నిధులను ఇస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం వెచ్చించే కోట్ల రూపాయల నిధులను ఇందిరమ్మ ఇండ్ల పేరుతో వాడకూడదు అని ప్రశ్నించారు. ఇవే కాకుండా నిరుపేదలైన ప్రతి వ్యక్తికి ఉచిత రేషన్ బియ్యం, మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులతో పాటు గ్రామాలలో పారిశుద్ధ్యానికి మంచినీటికి గ్రామపంచాయతీలకు కోట్ల రూపాయల నిధులు కేంద్ర బడ్జెట్ లోనివి కావా?? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకులకు తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ మండల బిజెపి అధ్యక్షుడు నగేష్ , మెదక్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మాజీ మండలం అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి బూత్ అధ్య క్షులు రాజ గౌడ్ శేఖర్ మైపాల్ యాదగిరి రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రథసప్తమి వేడుకలు



**పెద్ద శంకరంపేట,ఫిబ్రవరి 4 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో రథసప్తమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులతో ప్రధాన ఆచార్యులు వీరప్ప, ఆచార్య బృందం తోపాటు విద్యార్థులందరూ సామూ హికం సూర్య నమస్కారా లు చేశారు. అందరూ కలిసి దాదాపు 6, సూర్య నమస్కా రాలు చేయడం జరిగిందని ప్రధానాచార్యులు తెలిపారు. కాగా మహి ళలు తమ ఇంటి ముందు కల్లాపి చల్లి రథ సప్తమి పురస్క రించుకొని రథాలను అంద మైన ముగ్గులు వేసి వివిధ రంగులతో అలంకరించారు. ఆలయాలలో గృహాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలికలు బాలురు విభా గాలలో అత్యధికంగా సూర్య నమస్కా రాలు చేసిన విద్యార్థులకు బహుమతులను అంద జేశారు. మండల విద్యాధికారి వెంక టేశం, పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్, ఉపాధ్యక్షులు రాఘవులు, మోహన్లాల్, ఆ చార్యులు జైహింద్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, ఆచార్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



- ప్రత్యేక పూజలు నిర్వహించినఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్

**కౌడిపల్లి ఫిబ్రవరి 4 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో భాగంగా మంగళవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అతిధులకు శాలువాలతో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించిన గౌడ సంఘం సభ్యుల కు అభినందనలు తెలియజేశారు. ఆలయా నికి భూదానం చేసిన సారా అనంత రామ గౌడ్ ని అభినందించారు.అలాగే అనంత రామా గౌడ్ ఆలయం ప్రక్కన శివాలయం నిర్మాణానికి 1లక్ష 16 వేల రూపాయలు విరాళం అందజేస్తానని సభాముఖంగా ప్రకటించడంతో ఆవుల రాజి రెడ్డి అనంతరామ గౌడ్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్, గౌని అంజాగౌడ్, మాజీ సర్పంచ్ పద్మ కిష్టయ్య, సురేష్ ,బాలరాజ్ శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్ మండల యూత్ అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్ , మల్లేశం గౌడి మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన జిల్లా అధ్యక్షునికి సన్మానం



**శివంపేట్ ఫిబ్రవరి 4 (సిరి న్యూస్ ) :** భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వాల్దాస్ మల్లేష్ గౌడ్‌ను బీజేపీ శివంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రావు , ఎరుకల భిక్షపతి , మాజీ సర్పంచ్ గోపియా నాయక్ , నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, గిరి, కుమార్, దుబ్బ శేఖర్, చిన్న కృష్ణ, శంకర్, కృష్ణ, సుధాకర్, మహేష్, నాగరాజు, కిషోర్ రెడ్డి, రత్నాకర్, శ్రీకాంత్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రంగోత్సవ పోటీల్లో విద్యార్థులకు పతకాలు



**మనోహరాబాద్, ఫిబ్రవరి 4 సిరి న్యూస్ :** రంగోత్సవ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులకు పలు పతకాలు మంజూరైనట్లు మండలంలోని కాలకల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగం తెలిపారు. ఇటీవల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రంగోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చాటారన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలను హెచ్ఎం అందజేశారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మెదక్ రూరల్, ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** మెదక్ మండల పరిధిలోని ఎన్ఎస్ఎఫ్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, తండాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్‌బాబు మెదక్ మండలంలోని ఎన్ఎస్ఎఫ్ సబ్స్టేషన్లో సమ్మర్ యాక్షన్ పనులు చేయనున్న నేపథ్యంలో ఈ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, తాండాల్లో బుధవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ రూరల్ ఏఈ రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో ఆయా గ్రామాల ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ రాజ్‌కుమార్ కోరారు.

# బోరువేయించిన ఉపాధ్యాయుడు



**గజ్వేల్ ఫిబ్రవరి 04(సిరి న్యూస్) :** గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయాన్ని గమనించిన పాఠశాల పీఈటీ, డ్రాయింగ్ మాస్టర్ పాలమాకుల ప్రవీణ్ కుమార్ తన ఖర్చుతో బోరును వేయించారు. విద్యార్థుల సమస్యకు స్పందించి సొంత నిధులతో సమస్యను పరిష్కరించినందుకు ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## రేవంత్ సర్కార్‌వి మాటలు తప్ప చేతలు లేవు : తాలూకా లక్ష్మణ్



**అందోల్, ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** రేవంత్ సర్కార్‌వి మాటలు తప్ప చేతల్లో లేదని అందోల్ 5వ వార్డు బిఆర్ఎస్ నాయకులు తాలుకా లక్ష్మణ్ అన్నారు. రైతుబంధు, ఇందిరమ్మ పింఛన్లు, ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, మహాలక్ష్మి పథకం, ఎన్నికల ముందు హామీ ఇచ్చినా ఈ పథకాలు ఎక్కడ పోయాయన్నారు. పథకాల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. అంతేకాకుండా ప్రజాపాలన పేరుతో ప్రజలను మబ్బు పెట్టి ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్ కు తగిన బుద్ధి స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ కెసిఆర్ పాలన గుర్తుకు వచ్చేలా అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు అందోల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం అని, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాలుకా లక్ష్మణ్ అన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం



**హత్నూర, ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని శేర్ ఖాన్ పల్లి శివారులో వెలసిన శ్రీ పలుగు పోచమ్మ ఆలయం వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను ఫారెస్ట్ ఆఫీసర్లు కూల్చివేయగా బాధితులను మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ల మంగళవారం పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బ్రతుకుతెరువు కోసం చిరు వ్యాపారం చేసుకునే షెడ్లను కూల్చివేశారని న్యాయం చేయాలని కోరగా ఫారెస్ట్ ఆఫీసర్లతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. బాధితులకు న్యాయం చేయాలని కూల్చిన షెడ్లకు నష్టపరిహారం అందించేలా చూడాలని పలుగు పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్ల గౌడ్ కోరారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు పలుకు పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రే కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ చైర్మన్ సుదర్శన్ గౌడ్, మణిదీప్, హకీమ్, శేఖర్ గౌడ్, వరల నర్సింలు, బిక్షపతి, ప్రవీణ్ గౌడ్, బాబా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ సందీప్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 4 సిరి న్యూస్ :** మండలంలోని తాజా మాజీ సర్పంచులను నారాయణఖేడ్ పోలీస్లు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి, తాజా మాజీ సర్పంచ్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేశ్, రుద్రారం సర్పంచ్ ప్రభాకర్ నామ్ లిమిట్ సర్పంచ్ సత్తిపాల్ రెడ్డి, అభ్యంత, చాప్ట (కె )సర్పంచులను ముందస్తుగా అరెస్టు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తుర్కపల్లి, సర్పంచ్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని లేని పక్షాన ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన అన్నారు.

# విద్యారంగానికి మొండి చేయి..

- కేంద్ర బడ్జెట్ పై పవన్ కుమార్ ఫైర్..



**సిద్దిపేట, ఫిబ్రవరి 4 సిరి న్యూస్:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశ విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ విమర్శించారు. నంగునూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సాదుల పవన్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ లో విద్యా రంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం సిగ్గుచేటని, కేంద్రం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. విద్యను ప్రయోజనవంతంగా అభివృద్ధి చేస్తున్నామనే ప్రచారం ఉన్నప్పటికీ, వాస్తవాలు కేంద్ర విధానాలు విరుద్ధంగా ఉన్నాయని, జీడీపీలో విద్య రంగానికి కేటాయింపు 6 శాతం ఉండాలి కానీ, బడ్జెట్ లో కేవలం 2.8 శాతం మాత్రమే కేటాయించారని విమర్శించారు. 100 శాతం నాణ్యమైన పాఠశాల విద్య, సమ్మిళిత వృద్ధి అనే వాగ్దానం అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పక్షపాతం చూపించింది. 8 మంది ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నప్పటికీ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నోరు మెదప లేదన్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు వరాలు కురిపిస్తూ, తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు మొండి చెయ్యి చూపించడం తీరని అన్యాయమని మండిపడ్డారు. కార్యక్రమంలో బడే.అశోక్, నవీన్, బొజ్జ గోపి, శ్రీధర్, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కార్యాలయం ముందు సిపిఐ ధర్నా



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 4 (సిరి న్యూస్):** సమయపాలన పాటించని అధికారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు లేబర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ నాయకులు ఆనంద్, చిరంజీవి, మాట్లాడుతూ.. ఖేడ్ లోని కార్మిక శాఖ కార్యాలయం సహాయ కార్మిక అధికారి గిరిరాజు, జూనియర్ అసిస్టెంట్ సాయులు, విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్నారు.చుట్టపు చూపుగా మాత్రమే విధులకు హాజరవుతు వేతనాలు మాత్రం పూర్తిగా పొందుతున్నారన్నారు. వివిధ పథకాల లబ్దిదారులు వారికి రావాల్సిన పథకాల కోసం ఏడాది కాలంగా చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టు తిరుగుతున్న అధికారుల జాడ కనిపించడం లేదని నిరాశతో వెనువేరిగి వెళ్లిపోతున్నారు.కొత్త లేబర్ కార్డు కోసం వచ్చిన వారిని నీవు కూలి పనిచేవాడిలా లేవని, మహిళలకు లేబర్ కార్డ్ ఎందుకని ఇలా అనే కారణాలతో వారికి ఇబ్బందులకు చేస్తున్నారని వారు తెలిపారు. అధికారులు తమ ధోరణి మార్చుకొని విధులకు సక్రమంగా హాజరు కావాలని లేని యెడల డీసీఎల్ మరియు కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, పుప్పాల అశోక్, విజయ్, పాపయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు

- పాల్గొన్న న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి రమేష్




**సంగారెడ్డి, ఫిబ్రవరి 4 ( సిరి న్యూస్ ):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.భవాని చంద్ర ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి డి ఎం హెచ్ ఆఫీస్, సంగారెడ్డి నందు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఆహార అలవాట్లు మార్చుకొని ,రోగాల బారి నుండి దూరంగా ఉండాలని తెలిపారు.ఈ క్యాన్సర్ వ్యాధిని ముందుగా టెస్టులు చేసుకొని తెలుసుకోవడం వల్ల చికిత్స చేయించు కోవచ్చు అని ,అవగాహన వల్ల ఈ వ్యాధిని నయం చేసుకోవచ్చని, గుర్తించడం , నివారణ, చికిత్స అనే మూడు మార్గాల ద్వారా ఈ వ్యాధిని జయించవచ్చునని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురికావొద్దని ,గురిచేస్తే వారికి చట్ట రీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి రమేష్, గాయత్రి దేవి ,ఇంఛార్జి డీఎంహెచ్ఓ డా.శశాంక్, డాక్టర్లు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.